

# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 4 - ఏప్రిల్ - 2025 : పేజీలు 8


## సిసి.హరి అతని అనుచరులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి



ఎపిజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.రవి

**అనంతపురం ఏప్రిల్ 3 మనంన్యూస్ :**
శ్రీ సత్య సాయి జిల్లా సోమందేపల్లి మండలం సీనియర్ జర్నలిస్టు బి. శ్రీనివాసులపై సోమందేపల్లికి చెందిన మాస్టర్ వీవర్ సి సి. హరి అతని అనుచరులు అనిల్, పూజారి శంకర్, రామాంజి లు బుధవారం దాడి చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని. వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం (ఎపిజెఎఫ్) ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు బి.రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశాడు. ఒక ఘటనలో అరెస్టయి సోమందేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఉన్న ముద్దాయిల వివరాలు తెలుసుకునేందుకు, వార్త కవరేజ్ కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన మనం రిపోర్టర్ బి. శ్రీనివాసులు,

మిగతా 2లో

## లక్ష్య, ముస్కాన్, కాయకల్ప లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి



మిగతా 2లో

- జిల్లాలోని వైద్య అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలి
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు ఐ.ఎస్.ఓ గుర్తింపు
- సర్టిఫికెట్ అందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

*లక్ష్య, ముస్కాన్, కయుకల్ప లక్ష్యాలను సాధించేందుకు వైద్య ఆరోగ్య శాఖ వారు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ కోరారు. ఇందుకోసం జిల్లాలోని వైద్య అధికారులు, సిబ్బందికి క్వాలిటీ శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో డిఎంహెచ్ఓ , డిసిహెచ్ఎస్, జి జి హెచ్ అడ్మినిస్ట్రేటర్, ఈఈ ఏపీఎంఐఎస్ఐడిసి, ఏడి డ్రగ్, జిల్లా నాణ్యత బృందం,ఆన్‌లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏరియా హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్‌లు సిహెచ్‌సిలు, పి.హెచ్.సి ల మెడికల్ ఆఫీసర్లతో జిల్లా నాణ్యత హామీ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశంలోని ఆరోగ్య వ్యవస్థలలో నాణ్యతను నిర్ధారించడం కోసం నేషనల్ క్వాలిటీ ఇన్సూరెన్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.*

**అనంతపురం, ఏప్రిల్ 03 మనం న్యూస్ ప్రతినిధి :**
జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్దేశం అందరికీ అందుబాటులో సరసమైన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడమే లక్ష్యంగా నేషనల్ క్వాలిటీ అసురెన్స్ కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఎన్.క్యూ.ఏ.పి.లో కాయకల్ప, లక్ష్య, స్వచ్ఛ స్వస్త్ సర్వత్ర, మేరా హాస్పిటల్ ఆరోగ్య వ్యవస్థల్లో నాణ్యతను నిర్ధారించడం, ఆరోగ్య వ్యవస్థల అంతట బెంచ్ మార్కులను రూపొందించడానికి ఉపయోగపడే సూచనలు అందిస్తుందని తెలిపారు.జిల్లాస్థాయి క్వాలిటీ అస్సూరెన్స్ కమిటీ సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి మొదటి గురువారం నిర్వహించాలన్నారు.ఎన్. హెచ్.ఎం, హెచ్. ఆర్ఖాళీల జాబితా, జనరల్ సెక్షన్ ఖాళీల జాబితా నివేదికలు తయారు చేయాలన్నారు. అలాగే మెడికల్ సూపరింటెండెంట్లు, మెడికల్ ఆఫీసర్లకు ఎన్.క్యూ. ఏ.ఎస్ ఓరియంటేషన్ కార్యక్రమం వచ్చే శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జరుగునన్నారు.అనంత అభ్యాస్‌లో అందరూ పాల్గొనే విధంగా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జి.జి. హెచ్.లో లక్ష్య, ముస్కాన్ సర్టిఫికెట్లు పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని, కనుక ఈ సర్టిఫికెట్లు సాధించేందుకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. 2025 -26 ఆర్థిక సంవత్సరానికి మొదటి త్రైమాసికంలో లక్ష్యాలను సాధించే విధంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఆసు పత్రులలో పరికరాలు, సౌకర్యాల వారీగా హెచ్.డి.ఎస్ నిధుల వినియోగం జరిగే విధంగా చూడాలన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్‌స్ట్రు మెంట్స్, ఎక్విప్ మెంట్స్, అన్ని హాస్పిటల్స్ కోసం ఎన్.క్యూ.ఏ.ఎస్ అనాలిసిస్ చేయాలన్నారు. నాణ్యమైన ధృవీకరణ పత్రాలు పొందడానికి వైద్యాధికారులు,

## పాఠశాల యాజమాన్య కమిటీల ఆమోదంతో ప్రక్రియ

➲ పాఠశాలల పునర్వ్యవస్థీకరణ వెంటనే పూర్తి కావాలి ➲ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 03 మనం న్యూస్ :**
ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా పూర్తి అవగాహనతో, అప్రమత్తతతో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియ దాదాపు పూర్తయిన నేపథ్యంలో రేపటిలోగా పాఠశాలలను ఖరారు

మిగతా 2లో

ప్రభుత్వం 117 జీవోను ఉపసంహరించుకున్న నేపథ్యంలో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో మండల విద్యాశాఖ అధికారులతో పాఠశాలలు పునర్వ్యవస్థీకరణ ప్రక్రియపై పూర్తిస్థాయి సమీక్షను జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీల ఆమోదంతో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ కూడా ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయరాదని, విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సశాస్త్రీయంగా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.



### నా భర్త పరిటాల రవి హత్యలో జగన్ పాత్ర ఉంది..

## గతంలో సిబిఐ జగన్ని కూడా విచారించింది

- టీవీ బాంబు గురించి మాట్లాడుతున్న వారు కారు బాంబు గురించి కూడా మాట్లాడాలి
- సూట్ కేస్ బాంబు కూడా ఎవరు పెట్టారో చెప్పాలి
- తోపుదుర్తి సోదరులు వారి స్వార్థం కోసం ఫ్యాక్షన్‌నురెచ్చగొడుతున్నారు
- రాప్తాడు దేశం ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం ఏప్రిల్ 03 మనం న్యూస్ ప్రతినిధి :**
తన భర్త పరిటాల రవీంద్ర హత్యలో వైసిపి అధినేత మాజీ సీఎం వై ఎస్. జగన్ పాత్ర కూడా ఉందని రాప్తాడు దేశం ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపించారు. గురువారం అనంతపురం లోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో అమె మాట్లాడుతూ వైసిపి నాయకులైన తోపుదుర్తి బ్రదర్స్ తమపై ఇష్టారాజ్యంగా మాట్లాడుతూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఎప్పుడో జరిగిన సంఘటనలను ప్రస్తావిస్తూ ఫ్యాక్షన్ ను రెచ్చగొడుతున్నారన్నారు. సానే ఓబుల్ రెడ్డి, మద్దలచెరువు సూరి కుటుంబాలను లాగుతున్నారన్నారు. ఫ్యాక్షన్ తో తన కుటుంబంతో పాటు కుటుంబాలను కోల్పోయిన వారు ఎంత బాధ పడ్డారో అనుభవించిన తనకు తెలుసన్నారు.గంగుల భానుమతి, కనుముక్కల ఉమాకు తాను విజ్ఞప్తి చేస్తున్నానని ఫ్యాక్షన్ కారణంగా మన మూడు కుటుంబాలు నష్టపోయాయన్నారు. మన కుటుంబాలు ఫ్యాక్షన్ నుంచి బయటపడటానికి చాలా సమయం పట్టిందని, నేడు మూడు కుటుంబాలుప్రశాంతంగా ఉన్న సమయంలో తోపుదుర్తి సోదరులు మళ్ళీ ఇందులోకి అందరినీ లాగుతున్నారన్నారు. కనుక తోపుదుర్తివారి మాటలు నమ్మి వారి ఈ కుట్రలకు భాగస్వామ్యం కావద్దన్నారు. ఫ్యాక్షన్ ని రెచ్చగొట్టి చలి కాచుకోవాలని తోపుదుర్తి బ్రదర్స్ చూస్తున్నారన్నారు. వైసిపిని నమ్ముకున్న గంగుల భానుమతి, సానే ఉమారాణిలకు ఏమీ ఒరగబెట్టారని, ఎటువంటి పదవులు వారికి ఇవ్వలేదన్నారు. పైగా వారిని రెచ్చగొడుతున్నారన్నారు.టి.వి. బాంబ్ గురించి మాట్లాడేవారు కారు బాంబు గురించి ఎందుకు మాట్లాడడం లేదన్నారు.అదే విదంగా సూట్ కేసు బాంబు గురించి కూడా ఎందుకు మాట్లాడడం లేదని అమె ప్రశ్నించారు.పాపిరెడ్డిపల్లి లో జరిగిన సంఘటనపై రాజకీయం చేస్తూ తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. తోపుదుర్తి సోదరుల మాటలు నమ్మి వై.ఎస్. జగన్ కూడా వాస్తవం తెలుసుకోకుండా ఏదేదో మాట్లాడుతున్నారన్నారు. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక విషయంలో తాము జోక్యం చేసుకోలేదన్నారు. వైసిపి ఎంపీటీసీలపై నమ్మకం లేకనేవారిని క్యాంపులకు తరలించారన్నారు. తోపుదుర్తి చందు గతంలో చంద్రబాబు,లోకేష్ లపై ఎలా మాట్లాడారో అందరికీ తెలుసన్నారు.ఇప్పుడు కేసుల భయంతో గౌరవిస్తున్నట్లు సంబోధిస్తున్నారన్నారు. తోపుదుర్తి సోదరులు ఏది చెబితే అదే జగన్ మాట్లాడుతున్నారని, ఐదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన జగన్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. జగన్‌కి శుక్రవారం కలిసి వచ్చినట్టుందని కనుకనే శుక్రవారం రోజు పాపిరెడ్డిపల్లికి వస్తానంటున్నారన్నారు. హత్యకు గురైన లింగ మయ్యతో పాటు వైసిపి బాధితులను అందరినీ పరామర్శించాలన్నారు. తోపుదుర్తి బ్రదర్స్ వల్ల ఐదేళ్లలో వైసిపి వారే చాలామంది నష్టపోయారని, వారిని కూడా పరామర్శిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో జగన్ వచ్చి ఫ్యాక్షన్ రగిలించవద్దని తాము సూచిస్తున్నామన్నారు. అనంతపురం రూరల్ పరిధిలోని పాపంపేటలో

మిగతా 2లో

## సిసి.హరి అతని అనుచరులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

జన సూర్య రిపోర్టర్ బెస్త శ్రీనివాసులుపై స్థానిక ఎస్సై, పోలీసుల సమక్షంలోనే సి సి. హరి ఆయన అనుచర గుండాలు దాడి చేసి, మొబైల్ సెల్ ను ధ్వంసం చేసి వారి గుండా గిరి చూపించిన, స్థానిక పోలీసులు ఇంతవరకు అరెస్టు చేయకుండా కాలయాపన చేయడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. వెంటనే అరెస్టు చేయాలని లేకపోతే జర్నలిస్టుల యూనియన్ల ద్వారా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించాడు.

## నా భర్త పరిటాల రవి హత్యలో జగన్ పాత్ర ఉంది..గతంలో సిబిఐ జగన్ని కూడా విచారించింది

సర్వే నెంబర్ 106 క్రింద గల 63 సెంట్లలో నిర్వాసితులను సుప్రీమ్ కోర్టు ఆదేశంతో సంబంధిత అధికారులు ఖాళీ చేయించి ఇళ్ళు కూల్చివేయడం జరిగిందన్నారు. ఇందులో తనకు ఎటువంటి సంబంధం లేదన్నారు. తమ పార్టీ నాయకులుకూడాకూల్చివేతనుఅడ్డుకోబోయిఅరెస్టుకావడం జరిగింద న్నారు. కూల్చివేతను తోపుదుర్తి బ్రదర్స్ ఎందుకు అడ్డుకోలేదని ఆమె ప్రశ్నిం చారు. పైగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రాజకీయం చేస్తూ తాను రు.8 కోట్లుతీసుకున్నట్లు ఆరోపణలు చేశారన్నారు. తమ కుటుంబం ఒకరికి పెట్టేదే కానిచేయిచాచేదికాదన్నారు.ఇప్పటికైనాఆరోపణలుచేయడం, దుష్ప్ర చారం చేయడంతోపుదుర్తిసోదరులు మానుకోవాలని పరిటాల సునీత సలహా ఇచ్చారు.

## పాఠశాల యాజమాన్య కమిటీల ఆమోదంతో ప్రక్రియ

చేయాలని సూచించారు. ఇప్పటికే 93 శాతం పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తయిందని, ఈ ప్రక్రియలో ఎంఈవోలు విద్యాశాఖ అధికారులు చక్కగా పనిచేశారని అభినందించారు. మిగిలిన ఏడు శాతం పూర్తికాని పాఠశాలల విషయంలో స్థానిక శాసనసభ్యులతో మాట్లాడి ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులను ఒప్పించి సామరస్యంగా ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అంతకుముందు మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు, ఎంఈఓలతో సమీక్ష నిర్వహించగా, అంగన్వాడీలలో చదువుతున్న ప్రీ ప్రైమరీ 1, ప్రీ ప్రైమరీ 2 పిల్లలు ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలోనే ఒకటో తరగతిలో చేరేలాగా సమన్వయ పరచుకొని తల్లిదండ్రులను ప్రేరేపించి 100 శాతం అడ్మిషన్లు జరిగేలా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శ్రీమతి శైలజ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీదేవి,సమగ్రశిక్ష సీఎంవో గోపాలకృష్ణ, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య, ముస్కాన్, కాయకల్ప లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి...

క్వాలిటీ కమిటీలు ఆరోగ్య సిబ్బంది అందరికీ అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.శిక్షణ ఇచ్చేందుకు ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. జిల్లా నాణ్యత బృందానికి క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వాహన సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 8న జరగబోవు కార్యక్రమంలో ఎన్. క్యూ. ఏ. ఎస్ కింద ధృవీకరించబడిన 13 సౌకర్యాల కోసం సర్టిఫికేట్‌లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలోని పామిడి, గుంతకల్లు ఆసుపత్రులపై వచ్చిన పిర్యాదులను వాట్సాప్ ద్వారా డిసిహెచ్ఎస్ దృష్టికి పంపడం జరిగిందన్నారు. కళ్యాణదుర్గంకు సంబంధించిన సమస్యను జనవరి 28న పంపడం జరిగిందన్నారు. గుంతకల్లుకు సంబంధించి అంబులెన్స్ విషయంలో సమస్య ఉందని వాటిపై కూడా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని సంబంధిత అధికారులపై కలెక్టర్ మండిపడ్డారు. జిల్లాలోని వైద్య అధికారులు, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించారు. అలసత్వం వహిస్తే గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.జిల్లాలో పని చేసినంత కాలం క్రమశిక్షణతో పని చేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో అనంతపురం జిల్లాకు ఎక్కువ సర్టిఫికెట్లు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు.కాగా ఐఎస్ఓ గుర్తింపు పొందిన అనంతపురం డి.ఎం. హెచ్.ఓ కార్యాలయానికి ఐ.ఎస్.ఓ. 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు లభించడంతో గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికేషన్ సర్వీసెస్ సంస్థకు అందించిన సర్టిఫికెట్ ను డి.ఎం. అండ్ హెచ్.ఓ.ఈ.బి. దేవికి జిల్లా కలెక్టర్ అందజేశారు. సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఓ.ఈబిదేవి, డి.సి. హెచ్. ఎస్. పాల్ రవికుమార్, జి.జిహెచ్.ఎస్.పరిపాలనాధికారిమల్లికార్జున్,ఏపీఎస్ఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్,జిల్లా నాణ్యత బృందం అధికారులు స్టీఫెన్, శైలజ, సిహెచ్‌సిలు,పి. హెచ్.సిలమెడికల్అధికారులు,తదితరసిబ్బంది పాల్గొన్నారు.

# ఫైనాన్స్, వడ్డీ వ్యాపారాలపై ప్రత్యేక దృష్టి

– అధిక వడ్డీల పేరుతో ప్రజలను వేధించే వారిపై చర్యలు తీసుకోండి – సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్



**గుంతకల్లు ఏప్రిల్ 3 మనం న్యూస్ :** పట్టణంలో అధిక వడ్డీ లతో ఫైనాన్స్ కంపెనీలు వేధింపుల విషయంలో బాధితులు నేరుగా తమకు రక్షణ కల్పించాలని సిపిఐ పార్టీ కార్యాలయం కి వచ్చి కోరారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి గోపీనాథ్ మాట్లాడుతూ...గుంతకల్లులో ఫైనాన్స్, వడ్డీ వ్యాపారుల ఆగడాలు, మితిమీరిన వడ్డీల వసూళ్లు, లాక్ డౌన్ ఈ.ఎం.ఐ.ల పేరుతో బాదుతున్న చక్రవడ్డీలపై పోలీస్ వ్యవస్థ నిఘా పెట్టాలని కోరారు.గుంతకల్లు మండలంలో ఎక్కడైనా వడ్డీ వ్యాపారుల ఫైనాన్స్ సంస్థలు వేధింపులు, అధిక వడ్డిలు వసూలు చేస్తున్న వారి వివరాలు, వివిధ ఫైనాన్స్ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే నేరుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా గుంతకల్లు ప్రాంతంలో స్పందన ఫైనాన్స్, కీర్తన గోల్డ్ ఫైనాన్స్, స్పందన టాటా క్యాపిటల్ ఫైనాన్స్ గ్రామీణ కూటమి ఫైనాన్స్ పిన్ కేర్ ఫైనాన్స్ సంస్థ శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ, ఇవే కాక బళ్లారి ఫైనాన్స్ వారం వారం కంతుల, వడ్డీ వ్యాపారులు అధిక వడ్డిలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నట్లుగా ఉదయం నుంచి రాత్రి 11 గంటల సమయానికి గాని వారి ఇంటి దగ్గరనే ఫైనాన్స్ వారు గుంపులు గుంపులుగా ఉంచుకో వడం వారిని అవమాన సభ్యకరంగా మాట్లాడడం పలు ప్రైవేట్ ఫైనాన్స్ వయసు లేకున్నా వారికి ఏదో ఒక రూపంగా చిత్రీకరించి వారికి మాయ మాటలు ద్వారా జి కొట్టాల గ్రామంలో ఒక మహిళ రాధమ్మ అనే మోసపూరితమైన నయవం చకురాల చేతిలో ఫైనాన్స్ సంబంధించినటువంటి ఏజెంట్లు కుమ్మక్కై దళిత కుటుంబాలకు బిసి కుటుంబం చెందిన దాదాపుగా30కుటుంబాలురోధిస్తూపలు సమస్యలను సిపిఐ పార్టీ దృష్టికి తెచ్చారని అన్నారు. అధిక వడ్డీల కారణంగా సర్వం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుంతకల్లు మండలంలో అలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనిఅయినప్పటికీ సామాన్య ప్రజల అవసరాలు, వారి నిస్సహా యతలను వారికి అనుకూలంగా మార్చుకుంటూ వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తూ వారిని పీడిస్తున్న సంఘటనల పట్ల కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. ఎలాంటి అనుమతులులేకుండా,నిబంధనలు పాటించకుండా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వడ్డీ వ్యాపారుల పట్ల నిఘా పెట్టాలని తెలిపారు. అదే సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా చిట్టీలు నడిపే వారిపట్ల చర్యలు తీసుకోవాలని. బెట్టింగ్స్, అధిక వడ్డీ వ్యాపారులు, అక్రమ వ్యాపారం నిర్వహించే వారి పట్ల రిజిస్టర్ చిట్టీలు కాకుండా జీరో చిట్టీల వ్యాపారం నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడే వారి పట్ల, నిబంధనలు పాటించకుండా వ్యవహరించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని. ఇలాంటి వ్యాపారుల కారణంగా ఎంతో మంది ఆర్థిక ఇబ్బందులకు గురై మానసికంగా వత్తిడులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు.కావున పోలీసు వ్యవస్థతాహసిల్దార్ గ్రామాలలో వెంటనే పర్యటించి వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని అదేవిధంగా వాళ్లకి రక్షణ కల్పించి ఫైనాన్స్ సంస్థల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ కోరారు. ఒకవేళ ఈ కుటుంబాలలో ఏదైనా ప్రాణనష్టం కలిగితే దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వ అధికారుల పోలీసుఅధికారులే బాధ్యత భరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య జి కొట్టాల శాఖ కార్యదర్శి ఆటో సూర్యనారాయణ నూర్ మహమ్మద్ ,బాధితులు పేర్లు పెద్దక్క, భవాని, సరోజ, ఆదిలక్ష్మి ,రంగమ్మ, అంజనమ్మ ,చౌడమ్మ ,రామాంజనమ్మ ,ఓబులమ్మ, దుర్గమ్మ ,సునీత, రేణుకమ్మ, కృష్ణమ్మ, దేవాతి, దేవక్క ,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలలో పోలీసుల కార్డెన్ సెర్చ్

రౌడీ షీటర్లకు హెచ్చరికలు జారీ చేసిన టూ టౌన్ సిఐ రెడ్డప్ప



**ధర్మవరం ఏప్రిల్ 03 మనం న్యూస్ :** పట్టణ శివార్లలోని వైయస్సార్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, కేతిరెడ్డి కాలనీ, ఎల్–1, ఎల్–2, ఎల్ –3, ఎల్ –4 కాలనీలలో గురువారం టూ టౌన్ సీఐ రెడ్డప్ప కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో ఉండే రౌడీషీటర్లను గట్టిగా హెచ్చరించారు. అనంతరం అనుమానాస్పద ఇళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇళ్లల్లో మారణాయుధాలు, బాంబులు, ఇతరత్రా ఆయుధాలు ఏమైనా దాచారా అన్న అనుమానంతో క్షుణ్ణంగా పరిశీలించారు. కాలనీలో ప్రజలంతా ప్రశాంతంగా జీవించాలని,అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా అగుపడితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. సచివాలయాలలో మహిళా పోలీసులు ఉంటారని, వారికి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇవ్వగలిగితే, వారు తమ పోలీస్ స్టేషన్ కు సమాచారాన్ని అందిస్తారని తెలిపారు. ప్రజలందరూ కూడా ఐక్యమత్యంతో ఉంటూ, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నా, ప్రోత్సహించినా వెంటనే తమకు సమాచారం అందిస్తే తాము కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. అదేవిధంగా ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండాలనిసూచించారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌సిబ్బంది పాల్గొన్నారు.



రూ. 19 లక్షలు విలువ చేసే " ఎల్‌ఈడి డిస్ప్లే మహీంద్ర బొలేరో వెహికల్ "

# వాహనాన్ని జిల్లా పోలీసుశాఖకు అందజేసిన అదానీ ఫౌండేషన్



**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 3 మనం న్యూస్** : జిల్లాలో జరుగుతున్న నేరాల పట్ల ప్రజల్ని అప్రమత్తం చేయడానికి ఈ వాహనాన్ని "సురక్ష" పేరున జిల్లా వ్యాప్తంగా తిప్పేందుకు కార్యాచరణ ప్రణాళికలుసదరు " సురక్ష " వాహనాన్ని జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ప్రారంభిం చిన జిల్లా ఎస్పీ జగదీష్ సైబర్ నేరాలు( డిజిటల్ అరెస్టు, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్, ఏపీకి ఫైల్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ) రోడ్డు ప్రమాదాలు నియంత్రణ ( హెల్మెట్ / సీట్ బెల్టు ధరించడం, తదితర రోడ్డు భద్రతా నియమాల పాటింపు) గంజాయి, మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహన చేసే విధంగా సురక్ష వాహనాన్ని సిద్ధం చేశారు. ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయిస్తూ ప్రజల్ని అప్రమత్తం చేయనున్నారు. కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రూ. 19 లక్షల విలువ చేసే " ఎల్‌ఈడి డిస్ప్లే మహీంద్ర బొలేరో వెహికల్ "నుఅందజేసిన "అదానీ ఫౌండేషన్ తాడిపత్రి" వారిని అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్ అదాని ఫౌండేషన్ సౌత్ – 2 క్లస్టర్ సిఎంఓ అంకుర్ అగర్వాల్,క్లస్టర్ హెచ్ ఆర్ హెడ్ చిత్వాన్ బొహ్రా, తదితరులను అభినందించిన జిల్లా ఎస్పీఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సైబర్ సెల్ సి.ఐ షేక్ జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపురం ఎంపియుపి పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ

## – దాత భుజంగరావు విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ



**గోరంట్ల ఏప్రిల్ 03 మనం న్యూస్ :** గోరంట్ల మండలం కొండాపురం ఎంపియుపి పాఠశాలలోగురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవాణి ఆధ్వర్యంలో సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పూజ కార్యక్రమం సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాత భుజంగరావు స్వామి దాదాపు 20 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి అట్టలు, జామెంట్రీ బాక్స్, పెన్నులు, పెన్సిల్లు ఉచితంగా పంపిణీ చేశారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని దాత భుజంగరావు స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపాధ్యాయ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులందరూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని,సరస్వతీ దేవుని పూజించడం వల్ల ఆ అమ్మవారి కటాక్షం లభించి చదువు, జ్ఞానం ప్రాప్తిస్తాయన్న విశ్వాసం వేల సంవత్స రాల నుంచి భారతీయ సమాజంలో వ్యాపించి వుందని,ఈ పూజ చేయడం వలన విద్యార్థుల అందరికీ సరస్వతి దేవి అనుగ్ర హం ఉంటుంది. అందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని, ప్రస్తుత ప్రభుత్వంలో కాన్వెంట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యనందిస్తున్నాం˘న్నారని ,ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని తెలిపారుఅదేవిధంగాదాతభుజంగరావుసేవలనుకొనియాడారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవాణి తో పాటు ఉపాధ్యాయులు రామచంద్ర,శ్రీనివాసమూర్తి,గీత,శ్రీకళపాఠశాలవిద్యార్థివిద్యార్థినులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో మట్టి కుండలోని నీటిని తాగితే ఎంతో ఆరోగ్యం : పల్లెటూరి ప్రజలు



**అగళి,ఏప్రిల్ 03 మనంన్యూస్ :** పల్లెటూరి ప్రజలకు పూర్వం నుంచి మట్టి కుండలో నీరు తాగడమే ఆనవాయితీగా వస్తోంది. కానీ ఇప్పుడు ప్రజలు కుండలోని నీరా.. ఫ్రిడ్జ్ లోని నీరా... అంటూ... ప్రజలు ఫ్రిడ్జ్ లోని నీరు తాగుతూ లేనిపోని డాంబికాలకు పోయి అనారోగ్యాలు కొని తెచ్చుకుంటున్నారు....నిజానికి మట్టికుండల్లోనే నీరు తాగడం అనేది మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక.....వేసవి దృష్ట్యా ఎండలు క్రమంగా పెరుగుతున్న దృష్ట్యా పేదోడి ఫ్రిజ్ (మట్టి కుండలు)కు డిమాండ్ భలే పెరిగిపోయింది. మారుతున్న కాలంతో పాటు ఆరోగ్యంపై ప్రజలు దృష్టి పెట్టడంతో మట్టి కుండల్లో నీరు తాగితే ఆరోగ్యమని గ్రహించడంతో ఎక్కడికక్కడ చలి వేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. అదే సమయంలో ఇళ్లల్లో కూడా మట్టి కుండలు పెట్టేందుకు ప్రజలు ఆసక్తి చూపుతుండడంతో వీటికి మంచి గిరాకీ ఏర్పడింది. కుమ్మరి పని చేసేవారు ఒక్కో కుండ సైజును బట్టి 180 నుండి 200 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. పట్టణాల్లో అయితే 300 నుండి 400 రూపాయలుగా విక్రయిస్తున్నారు. ఆరోగ్యానికి మట్టి కుండలో నీరు ఉపయోగకరమని వైద్యులు సైతం సూచిస్తుండడంతో అగళి మండల పరిధిలోని గ్రామాల్లోని మట్టి కుండల విక్రయాలు జోరందుకున్నాయి.ఫ్రిడ్జ్ వచ్చాక మట్టికుండలని వాడే వారి సంఖ్య తగ్గిపోయింది. నిజానికి మట్టి కుండలోని నీళ్లు తాగడం వల్లే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. వేసవి నెలలో ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఫ్రిజ్లో పెట్టిన నీటిని తాగే వారి సంఖ్య అధికంగా ఉంది. వేసవిలో చల్లని నీటిని తాగితేనే దాహం తీరేది. దాహార్తిని తీర్చుకోవడానికి ఫ్రిజ్లో పెట్టిన నీరు మాత్రమే కాదు. మట్టికుండలో నీరు తాగినా చాలు, నిజం చెప్పాలంటే ఫ్రిజ్ కన్నా మట్టి కుండలో నీటిని తాగడమే ఆరోగ్యానికి అన్ని రకాలుగా మంచిది. ఫ్రిజ్ ఉన్నవారు కూడా మట్టికుండను ఇంట్లో పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మట్టి కుండలకు సహజంగానే శీతలీకరణ లక్షణాలను కలిగి ఉంటాయి. వీటిలో నిలువ చేసిన నీటి ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడతాయి. ఈ కుండలను బంకమట్టితో తయారుచేస్తారు. వాటికి పోరస్ స్వభావం ఉంటుంది. అంటే భాష్పీభవనాన్ని అనుమతిస్తుంది. దీనివల్ల నీరు సహజంగానే వాతావరణంలోని ఉష్ణోగ్రత కన్నా చాలా తక్కువగా ఉంటుంది. ఆ నీరు చాలా తాజాగా ఉంటుంది. కాబట్టి మట్టి కుండలోని నీటిని తాగితే దాహం త్వరగా తీరుతుంది.మట్టి కుండల్లో నిల్వ చేసిన నీటిని తాగడం వల్ల మట్టిలో ఉన్న ఖనిజాలు కలుస్తాయి. ఈ ఖనిజాలు కాస్త ప్రత్యేకమైన రుచిని అందిస్తాయి. ఆ మట్టిదనంలోని రుచి నీటికి అంటుతుంది. ఆ నీటిని తాగితే చాలా టేస్టీగా తాజాగా అనిపిస్తాయి. మట్టికుండకు పోరస్ స్వభావం ఉంటుంది. కాబట్టి అది ఉపరితలంపై గాలి ప్రసరణను అనుమతిస్తుంది. అంటే నీరు ఒకే చోట నిలిచిపోకుండా మట్టికుండ మొత్తం ఆ తాజాదనం పాకుతుంది. మట్టి కుండలోని నీటిలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు విడుదలవుతాయి. అవి నీటిని ఆల్కలైజ్ చేసే ప్రత్యేకమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఈ ఆల్కలైన్ నీటిలో ఆమ్లతను తటస్థం చేస్తుంది. దీనివల్ల ఆ నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది. మట్టి కుండలో నీరు ఆరోగ్యకరమైన పి హెచ్ సమతుల్యతను కలిగి ఉంటాయి. ప్లాస్టిక్ లేదా ఇతర లోహపు పాత్రల్లాగా మట్టి కుండలు హానికరమైన రసాయనాలను లేదా కలుషితాలను నీటిలోకి విడుదల చేయవు. కాబట్టి నీరుచెక్కుచెదరకుండాఅలానే ఉంటుంది. అవసరమైన పోషకాలు,ఖనిజాలు కూడా చెక్కుచెదరకుండా ఉంటాయి.మట్టి కుండలలో వేసిన నీటిని తాగడం వల్ల ఎలాంటి ప్రతికూల ప్రభావాలు పడవు.నీటి నిల్వ కోసం మట్టి కుండలను ఎంచుకోవడం చాలా అవసరం. ప్లాస్టిక్ సీసాలు వంటి వాటిలో తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో హాని జరుగుతుంది. పర్యావరణానికి ప్లాస్టిక్ వల్ల అన్నీ నష్టాలే. పర్యావరణాన్ని అలాగే ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే మట్టికుండలను వినియోగించడం మొదలుపెట్టాలి. మట్టి కుండలలో వండిన ఆహారం తినడం వల్ల,మట్టి కుండలో నిల్వ ఉంచిన నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యంగా సాగుతుంది. జీర్ణాశయంతర వ్యాధులు కూడా రాకుండా ఉంటాయి. అజీర్ణం,గుండెల్లో మంట వంటి లక్షణాలను తగ్గిస్తుంది అని పెద్దలు అంటున్నారు.



# వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ,మండల టిడిపి నాయకులు





**ఆగళి, ఏప్రిల్ 03 మనం న్యూస్ :** మండల పరిధిలోని రామనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు సివిల్ ఇంజనీర్ ఎస్ వి చలపతి కుమారుడు ఎస్ వి పవన్ కుమార్ వివాహ మహోత్సవం బుధువారం,గురవారం రెండురోజుల పాటు కర్ణాటక రాష్ట్రం సిరా పట్టణం శ్రీ అన్నపూర్ణేశ్వరి కళ్యాణమండపంలో సాంప్రదాయబద్ధంగా అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వివాహ వేడుకలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మడక శిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని నవ వధూవరులనుఆశీర్వదించిశుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా వారికి శాలువా కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వారితోపాటు మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, జడ్పిటిసి సభ్యులు ఉమేష్,మండలకన్వీనర్లుకుమార స్వామి, దాసిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జయప్ప,మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్,మాజీ ఎంపీపీ నరసింహప్ప,సర్పంచ్ నరసింహమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్,జిల్లావాల్మీకిసంఘం ఉపాధ్య క్షులు కేఎన్రమేష్,సీనియర్నాయకులు టీ పొడి రాజన్న, రామచంద్రారెడ్డి,యువనాయకుడు హెచ్డి హళ్ళి మంజునాథ్,తదితరటిడిపినాయకులు పాల్గొన్నారు.

# భక్తి భావంతో ఘనంగా జ్యోతోత్సవం



**ఓడి చెరువు, ఏప్రిల్ 03, మనంన్యూస్:** ఓడి చెరువు మండలం చౌడం పల్లి గ్రామ దేవత శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి జ్యోతి మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతోఘనంగానిర్వహించారు.శ్రీచౌడేశ్వరీఅమ్మవారి ఆలయంలో అమ్మవారి విగ్రహన్ని,మూల విరాట్ కు గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణతో,జ్యోతి సంఘం వారి పద్యాలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు, విద్యుత్ కాంతుల తో అలకరించిన,అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహనికి పూల మాలలు వేసి,పూజలు చేసి ఊరేగింపు ప్రారంభించారు,బుదువారంఅర్ధరాత్రిజ్యోతిమహోత్సవంఅంగ రంగవైభవంగా,అమ్మవారి దర్శణం,జ్యోతి మహోత్సవం నిర్వహించారు. వచ్చిన భక్తులకు అమ్మవారి దర్శనం అయిన తర్వాత తీర్థ ప్రసాదం అంద జేశారు.ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు, భజన మండల సభ్యులు, సంఘ సభ్యులు భజన బృందాలుకోలాటంబృందాలు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో పిడుగులు పడే అవకాశం ఉంది

## జాగ్రత్తగా ఉండాలని కోరిన... ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె ఏప్రిల్ 3 మనంన్యూస్ :** జిల్లాలో అకాల వర్షాలు కురిసి, పిడుగులు పడే అవకాశం ఉందని ఎ.పి. విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొన్న నేపథ్యంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ముఖ్యంగా పిడుగులు పడే అవకాశమున్న పొలాల్లో పని చేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల కింద , బహిరంగ ప్రదేశాల్లో ఉండొద్దని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీసూచించారు.అలాగే విద్యుత్ మరియు వ్యవసాయ శాఖల అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకొని ఎక్కడ ఎలాంటి నష్టం జాగ్రత్త పడాలని సూచించారు.

# యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం

## – ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య శ్రీ సత్య సాయి జిల్లా చైర్మన్ కే యన్ బాబు

## – ఏపీ ఎమ్మార్పీఎస్ శ్రీ సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి తిప్పయ్య

**గోరంట్ల ఏప్రిల్ 3 మనంన్యూస్:** విజయవాడలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో.. రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆశీస్సులతో బుధవారం ఉమ్మడి అనంతపురం జిల్లా. యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ .ప్రమాణ స్వీకారం చేసిన... మాజీ ఎంపీపీ కేశవయ్య ను గురువారం పెనుగొండ పట్టణంలో ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య శ్రీ సత్య సాయి జిల్లా చైర్మన్ కే యన్ . బాబు మరియు ఏపీ ఎమ్మార్పీఎస్ శ్రీ సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి తిప్పయ్య కలసి శుభాకాంక్షలు తెలుపుతూ దుశ్యాలతో ఘనంగా సన్మానించారు.



## పంట పొలాన్ని పరిశీలించిన శాస్త్రవేత్తలు



**బెలుగుప్ప ఏప్రిల్ 3 మనం న్యూస్ :** జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు ఆవులెన్న గ్రామంలోని చాకలి మల్లికార్జున మొక్కజొన్న పొలాలను శాస్త్రవేత్తలు సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారి పరిశీలించడం జరిగినది. గత వారం ఆవులెన్న గ్రామానికి చెందిన మల్లికార్జున తన పొలంలో వేసిన మొక్కజొన్న పంట నాసిరకం విత్తనం వలన పంట సరిగా రాలేదని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి శాస్త్రవేత్తల బృందాన్ని పంట పరిశీలించడానికి నియమించారు. శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతు పొలాన్ని పరిశీలించారు. రైతు పొలంలోని మట్టి నీరు మరియు పంట యొక్క నమూనాల సేకరించి పూర్తి నివేదికను జిల్లా వ్యవసాయ అధికారికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మాధవి లత, లక్ష్మణ్ కళ్యాణదుర్గం విసివిజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త చంగల్రాయుడు కళ్యాణదుర్గం సహాయం వ్యవసాయ సంచాలకులు ఎల్లప్ప, మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ రైతులు మల్లికార్జున కుళ్లాయప్ప గ్రామ వ్యవసాయ అధికారి తులసి పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉరాల కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు మెగా వైద్య శిబిరం



**శెట్టూరు ఏప్రిల్ 03 మనంన్యూస్ :** శాంతిరామ్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతోమండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి ఆపరేషన్ వైద్య శిబిరానికికంటి సంబంధిత వ్యాధి గ్రస్థులు హాజరైనారు.ఈ సందర్భంగాకంటి సంబంధిత సమస్యలకువైద్య నిపుణులచేకంటి పరీక్షలు నిర్వహించిశిబిరంలో కంటి ఆపరేషన్లు అవసరమైన వారికిఅత్యాధునికమైన లెన్స్ కూడాఉచితంగా అమర్చికంటి ఆపరేషన్ అవసరమైన వారికి అదేరోజు నంద్యాలకు తీసుకెళ్లి శాంతిరామ్ ఆసుపత్రి యందుఉచితంగా కంటి ఆపరేషన్ లను చేయబడును అందులో భాగంగానే సుమారు25మందిని నంద్యాలలో గల శాంతిరామ్ ఆసుపత్రికి తీసుకెళ్లడంజరిగిందన్నారు.ఇలాంటిఉచితవైద్యశిబిరాలునుప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో.. టీడీపీజిల్లా యాదవసంఘం అధ్యక్షుడు నాగేష్ యాదవ్ నాయకులు వెట్టి తిప్పేస్వామి బీజేపీ మండల కన్వీనర్నాగరాజు యాదవ్ సోసియల్ మీడియా కన్వీనర్ నాగేష్ పాల్గొన్నారు.

## కర్నాటక మద్యం పట్టివేత

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 3 మనంన్యూస్ :** అనంతపురం డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య ఆదేశాల మేరకు ప్రోహిబిషన్ ఎక్సైజ్ హిందూపురం స్టేషన్ పరిధిలో తూమకుంటకు వెళ్ళు దారిలో సూగూరు గేటు నందు గురువారం ఉదయం రాబడిన సమాచారం మేరకు స్థానిక పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన చిన్నబాబు కుమారుడు ప్రసాద్ వర్మ అను వ్యక్తి ఒక బజాజ్ ద్విచక్ర వాహనం మీద సుమారు 288 హయవార్డ్స్ విస్కీ కర్ణాటక రాష్ట్ర మద్యం (30 లీటర్లు) రవాణా చేయుచుండగా పోలీసులు అరెస్ట్ చేసినట్లు సీఐ లక్ష్మి దుర్గయ్య పేర్కొన్నారు. నిందితున్ని రిమాండ్ కుపంపారు.ఈ కార్యక్రమంలో సీఐ సునంద, ఎస్ఐలు, సత్యనారాయణ, పృథ్వి, ఫరూక్,నరసింహ,వెంకటేష్,అంజి,శివ,సుధాకర్తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పథంలో అనంతపురం వైద్య కళాశాల



**అనంతపురం సిటీ ప్రతినిధి, ఏప్రిల్ 3 మనం న్యూస్ :** అనంతపూర్ వైద్య కళాశాల అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ అటు విద్యార్థులకు విద్యా బోధనలు పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్ల యొక్క తోడ్పాటు అయితేనేమి ,యూజీ మరియు పీజీ విద్యార్థులను అభివృద్ధి , నాలెడ్జ్ సముపార్జన దిశగా ఇక్కడ అధ్యాపకులు ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు ఆధ్వర్యంలో అన్ని రకాల చర్యలు కొనసాగపడుతున్నాయి. దీంట్లో భాగంగా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ మరియు మోలిటీ మీటింగ్ అని రెండు మీటింగ్స్ ను ప్రతి నెల మూడవ మరియు నాలుగో గురువారము క్రమం తప్పకుండా గత 14 నెలల నుంచి ఇక్కడ నిర్వర్తించడం జరుగుతోంది. ఈ మాటాలిటీ మీటింగ్లో అనంతపురం వైద్యశాలలో గత నెల చనిపోయిన వారిలో ముగ్గురు పేషంట్ల వ్యాధి,వైద్యం గురించి కులం కుశంగా వాళ్ళ వ్యాధి గురించి చర్చించటం జరుగుతుంది. ఈ సమావేశాలలో పేషెంట్లకు మనం ఇచ్చిన వైద్యము సరిగా జరిగిందా లేదా ఇంకా మెరుగైన వైద్యం ఇచ్చి ఉంటే బతికి ఉండేవారా, లేకపోతే మెరుగైన వైద్య సంస్థలకు పంపించి ఉంటే బతికేవార అని ఆలోచించి , ఇంకా ఏ విధమైన విధి విధానాలు మనము ఇంప్రూవ్ చేసుకుంటే ఈ పేషెంట్ బతకవచ్చు అనే విషయాలను కూలంకుషంగా చర్చించి అందరూ ఒక ఏకాభిప్రాయానికి వస్తారు .దీని ఫలితంగా భవిష్యత్తులో ఇటువంటి జబ్బులు ఉన్న పేషెంట్లు మన హాస్పిటల్ కు మన కళాశాలకు వచ్చినప్పుడు ఏ విధమైన వైద్యం అందించాలని దశ దిశ మార్గ నిర్దేశకాలు కూడా ఇక్కడ మేము చర్చించడం జరుగుతోంది దీంట్లో మేము సబ్జెక్టు గురించి దోపవాదాలు చర్చలు క్రమశిక్షణ తప్పకుండా జరుగుతూ ఉంటాయి . మితిన్ద లిమిట్స్. గత సంవత్సరం నరకాలంగా ఈ సమావేశంలో చురుకుగా పాల్గొని విద్యార్థులకు అన్ని మేలుకోలు నేర్పిస్తూ పేషెంట్ యొక్క పురోగతికి కావాల్సిన జాగ్రత్తలు మెలకువలు అన్ని చర్చించి వాళ్ళ తోడ్పాటుకు వాళ్ళ అభివృద్ధికి అదేవిధంగా కళాశాల మరియు హాస్పిటల్ లకు పేరు తీసుకురావడానికి ఎంతో కృషిచేసి ప్రతినెలా వీటిలో యాక్టివ్ గా వీటిలో ఆక్టివ్ గా పార్టిసిపేట్ చేసిన డాక్టర్ శంషాద్ బేగం గైనకాలజీ డాక్టర్ నవీన్ కుమార్ లను ప్రిన్సిపాల్ డాక్టర్స్ మాణిక్యరావు గారు అభినందించి సన్మానించడం జరిగింది. వీరి ఇదే విధంగా ముందు ముందు వాళ్ళ యొక్క తోడ్పాటును కొనసాగిస్తూ కళాశాల అభివృద్ధికి తోడ్పడాలని ప్రిన్సిపాల్ గారు కోరుకున్నారు వీరితోపాటు ఈ యొక్క కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ప్రొఫెసర్లు డాక్టర్ బి శ్రీనివాస్ డాక్టర్ శరవన్ సోనియా డాక్టర్ రామస్వామి నాయక్ డాక్టర్ ఆత్మరామ్ డాక్టర్ శివ శంకర్ నాయక్ తదితరులను అభినందించడం జరిగినది. ఈ రకమైన సమావేశాలు చర్చా వేదికలు గతంలో ఈ కళాశాలలో ఉండేటివి కాదు మేము డాక్టర్ మాణిక్యరావు ఈ కళాశాలకు వచ్చిన తర్వాత ఎంతో నాలెడ్జ్ ను విజ్ఞానము మేలుకు వలను నేర్చుకున్నామని వైద్యులు మరియు వైద్య విద్యార్థులు యొక్క కృషిని తోడ్పాటును మరొకసారి అభినందించి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# నేటివిద్యార్థులే.. రేపటి శాస్త్రవేత్తలు

### – జేవీవీ అభినందన సభలో వక్తల ఆకాంక్ష



**అనంతపురం, ఏప్రిల్ 03, మనంన్యూస్:** నేటి విద్యార్థులు చదువులో బాగా రాణించి.. భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం పాతూరులోని ప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్లో విద్యార్థుల అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎం.వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు స్కూలు స్థాయి నుంచె ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకో వాలన్నారు. ఎప్పుడైతే మన మనసులో ప్రశ్న మొదలవుతుందో అప్పుడే మన మెదడు చాలా చురుగ్గా పనిచేస్తోందని.. అటువంటి వాళ్లే భవిష్యత్తులో గొప్పగా రాణించగలరని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఎక్స్ పొలో "మూఢ నమ్మకాలు శాస్త్రీయ దృక్పథం"అనే అంశంపై నిర్వహించిన పోటీలలో అనంతపురంనకు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి రావడం చాలా గర్వకారణమని జేవీవీ నగర గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ పి. ప్రసూన పేర్కొన్నారు. శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజ నిర్మాణంలో జేవీవీ కీలక పాత్ర పోషిస్తుందని, దీనికి మంచి ఉదాహరణగా ప్రశాంతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభాపాటవాలే నిదర్శనమన్నారు. మంత్రాలు మహిమలు అంటూ ఏమీ ఉండవని ఉండేదంతా సైన్స్ మాత్రమేనన్న శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించడం అలవర్చుకోవాలని ఆమె విద్యార్థులను కోరారు. సభ అనంతరం రాష్ట్ర, జిల్లా స్థాయిలలో బహుమతి పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తరిమెల అమర్ నాథ్ రెడ్డి, సలీం, స్కూల్ యాజమాన్యం ఎన్.ఎం.ఇక్బాల్, షమీం జేవీవీ నగర నాయకులు రామిరెడ్డి, తిరుపాలు, రామకృష్ణ, ప్రసాద్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సామాజిక మాధ్యమాల్లో కులాల మధ్య రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 3 మనం న్యూస్ :** సామాజిక మాధ్యమాల్లో కులాలు మధ్య విద్వేషాలు సృష్టించే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ జగదీష్ హెచ్చరించారు. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్ స్టాగ్రామ్, టెలిగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్) మరియు ఇతర సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచేలా అనుచిత, అనైతిక, అవమానకర రీతిలో పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటాం నిజానిజాలు తెలుసుకోకుండా వివాదాస్పద విషయాలు లేదా తప్పు దారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టినా... షేర్ చేసే వారిపై, అనుచిత/అసభ్య పోస్టులు పెట్టడానికి ప్రోత్సహించటం, సహకరిం చటం వంటివి కూడా చట్టరీత్య నేరంరాజకీయం గాను...కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసినా చట్టప్రకారం తీవ్రమైన చర్యలుఉంటాయని తెలిపారు సామాజిక మాధ్యమాలలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్నా... తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసినా... వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసినా ఆ గ్రూపు అడ్మిన్ ను బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయ బడుతాయి ఇతరుల మనోభావాలు, మానా భిమానులు దెబ్బతినేలాగానీ కుల/మత/రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా, మతపరమైన, సున్నిత అంశాల్లో వదంతులు/అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిం చేలా పోస్టులు పెట్టరాదుసామాజిక మధ్యమాలను మంచి పనులకుఉపయోగించుకోవాలేతప్ప దుర్వినియోగం చేయడం... విద్వేషాలు, శాంతి భద్రతల సమస్యలు సృష్టించేలా వ్యవహరిం చరాదు. మంచి పనులకు కాకుండా చట్ట ప్రతిరేకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగా సైబర్ సెల్ సిబ్బందిచే నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులుగమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారినివెంటనేగుర్తించిఅట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.



## ఎన్టీఆర్ విగ్రహంప్రతిష్టాపన కార్యక్రమం



**అమడగూరు ఏప్రిల్.3 మనం న్యూస్** : అమడగూరు మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ప్రాంతంలోని నందమూరి తారక రామారావు గారి విగ్రహ ప్రతిష్టాపనకు శంకుస్థాపన చేసిన మండల నాయకులు స్థానికస్ సర్పంచ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ప్రాంతంలోని రామారావు విగ్రహం ఏర్పాటు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు త్వరలో విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు ఇన్ని సంవత్సరాలుగా ఇంతవరకు విగ్రహం గురించి పట్టించుకోలేదు కానీ ఈ తెలుగుదేశం గవర్నమెంట్ లో స్థానిక మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి బాధ్యత తీసుకొని స్థానిక సర్పంచ్ షబ్బీర్ చేతుల మీదుగా పని ప్రారంభించారు అందులో భాగంగానే గురువారం నాడు స్థూపానికి శంకుస్థాపన చేశారు త్వరలో విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు మండల నాయకులు ప్రకటించారు విగ్రహం మన ప్రియతమ నాయకుడు పల్లె రఘునాథ్ రెడ్డి మరియు పల్లెసిం రదర రెడ్డి కేతులమీదుగా విగ్రహ ప్రతిష్టాపన జరుగుతుందని నాయకులు తెలియజేశారు అందులో భాగంగానే మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి అక్కడికి చేరుకొని కొబ్బరికాయ కొట్టి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ షబ్బీర్ భాష, రామచంద్ర రెడ్డి, టైలర్ రామాంజులు,నందిరెడ్డి, దొడ్డ మూర్తి అంగడి లచ్చి, గాయత్రి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పిడుగు పడి మహిళ మృతి



**గుంతకల్లు ఏప్రిల్ 03 మనంన్యూస్** : మండలంలోని కదిరిపల్లి గ్రామంలో బుట్ట ఇంద్రజ (23) పై పిడుగు పడి మృతి చెందింది. వివరాలు గురువారం కదిరిపల్లి గ్రామంలో బుట్ట వెంకటరమణ బార్య బుట్ట ఇంద్రజ వయసు 23 సంవత్సరాలు ఈమెకు ఒక కూతురు సంతానం కలరు పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా పిడుగు పడి ఈమె మరణించినారు. ఈ విషయం తెలుసుకున్న గుంతకల్లు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## చెత్త సేకరణపై అవగాహన సదస్సు

**- కాలనీలను శుభ్రంగా ఉంచుకోండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి**

**- మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది - టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున**

**బెలుగుప్ప ఏప్రిల్ 3 మనంన్యూస్** : కాలనీలను శుభ్రంగా ఉంచుకోండి, ఆరోగ్యాన్ని కాపాడుకోండి అంటూ, మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంది అని టిడిపి జిల్లా కార్యదర్శి బోయ మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నందు చెత్త సేకరణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇళ్ల మధ్య చెత్తను శుభ్రంగా చేసుకుంటే ఆరోగ్యంగా అందరూ ఉంటారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టు పక్కల్లో ఉన్న చెత్తను సేకరించి వాటిని కాలనీకి దూరంగా పారివేయాలని ఆయన తెలిపారు. స్వయంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున చీపురను చేతబట్టి ఎస్సీ కాలనీని శుభ్రం చేయడానికి నడుం బిగించారు. అతని వెంట చాలామంది కాలనీ వాసులు చెత్తను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఎంపీడీవో లక్ష్మీనారాయణ, మండల పరిపాలన అధికారి నాగేశ్వర శాస్త్రి, పంచాయతీ కార్యదర్శి శివరంజని అదేవిధంగా మండల కేంద్రం నందు పనిచేస్తున్న కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సోషల్ రెస్పాన్సిబులిటీ కింద సహాయపడిన దాతలకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానం



**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 3 మనం న్యూస్ :** సుమారు రూ. కోటి విలువ చేసే డ్రోన్ కెమేరాలు, సి.సి.కేమేరాలు, సోలార్ లైట్స్, బాడీవోర్న్ కెమేరాలు, ఎల్ఈడి డిస్ప్లే మహీంద్రా బొలేరో వాహనాలను అందజేసిన వివిధ కంపెనీలుకార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద జిల్లా పోలీసుశాఖకు సుమారు రూ. కోటి విలువ చేసే డ్రోన్ కెమేరాలు, సి.సి.కేమేరాలు, సోలార్ లైట్స్, బాడీవోర్న్ కెమేరాలు, ఎల్ ఈ డి డిస్ప్లే మహీంద్రా బొలేరో వాహనాలను వితరణతో అందజేసిన దాతలను(సంస్థల ప్రతినిధులను) అభినందించి సన్మానించిన జిల్లా ఎస్పీ జగదీష్ దాతల సంకల్పంతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని జిల్లా ఎస్పీ వెల్లడి ... స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో దాతలను సన్మానించిన జిల్లా ఎస్పీ జగదీష్ జిల్లాలో చాలా మంచి దాతృత్వమున్న దాతలు ఉన్నారని... సిఎస్ఆర్ కింద సుమారు కోటి రూపాయల విలువ చేసే డ్రోన్ కెమేరాలు, సి.సి.కేమేరాలు, సోలార్ లైట్స్, బాడీవోర్న్ కెమేరాలు, ఎల్ఈడి డిస్ప్లే మహీంద్రా బొలేరో వాహనాలు అందజేయడం ముదావహంగత ఆగస్టులో జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న అనతీ కాలంలోనే ఈ స్థాయిలో ప్రజా శ్రేయస్సు కోసం స్వచ్ఛంధంగా ముందుకు రావడం శుభపరిణామంఈసందర్భంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వితరణగా దోహదపడిన ఆయా కంపెనీల సేవలు గుర్తు చేసుకుని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన జిల్లా ఎస్పీ జిల్లా పోలీసుశాఖకు వితరణగా అందించిన దాతలు ( సంస్థలు) వివరాలు :తాడిపత్రి అల్ట్రాటెక్ కంపెనీ వారు రూ. 10.05 లక్షల విలువ చేసే 50 సోలార్ లైట్స్మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ వితరణ... రూ. 33 లక్షల విలువ చేసే 300 అత్యాధునాతన సోలార్ బేస్డ్ సి.సి.కెమేరాలురూ. 18.17 లక్షల విలువ చేసే 10 డ్రోన్ కెమేరాలను అందజేసిన అర్జాస్ స్టీల్ ప్రయివేట్ లిమిటెడ్ 05 లక్షల విలువ చేసే 02 డ్రోన్ మరియు 07 బాడీవోర్న్ కెమేరాలను అందజేసిన సప్తగిరి క్యాంపర్ ప్రయివేట్ లిమిటెడ్రూ. 10 లక్షలు విలువచేసే 6 డ్రోన్ కెమేరాలను అందజేసిన జిందాల్ స్టీల్ కంపెనీరూ. 19 లక్షలు విలువ చేసే " ఎల్ఈడి డిస్ప్లే మహీంద్ర బొలేరో వెహికల్ " వాహనాన్ని జిల్లా పోలీసుశాఖకు అందజేసిన అదానీ ఫౌండేషన్, తాడిపత్రి వారు అదనపు ఎస్పీ డి.వి.రమణ మూర్తి, మొబీస్ ఇండియా మాడ్యూల్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎస్ఆర్ ఇన్చార్జ్ అసిస్టెంట్ మేనేజర్ సింధుజ, అడిషనల్ మేనేజర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ శ్రీనివాస్,అర్జాస్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ఆర్ ఉపాధ్యక్షుడు మ్యాక్సీ ఫెర్నాండెస్, ప్లాంట్ హెచ్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ ఠాకూర్, అసిస్టెంట్ మేనేజర్ ఎక్స్టర్నల్ రిలేషన్స్ వెంకటేష్ అదాని సిమెంట్ సౌత్ 2 క్లస్టర్ సీఎంఓ అంకుర్ అగర్వాల్, క్లస్టర్ హెడ్ చిత్వాన్ బొహ్రా, చీఫ్ ప్లాంట్ మేనేజర్ పివి కృష్ణయ్యయాదవ్,హెడ్మెయింటెనెన్స్రవీందర్ రెడ్డి...జిందాల్ సాయి లిమిటెడ్ ప్రెసిడెంట్ అండ్ యూనిట్ సౌమ్య జ్యోతి సర్కార్, మేనేజర్ కార్పొరేట్ అఫైర్స్ సుభాని,అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ యూనిట్ సజేంద్ర కుమార్, ఫంక్షన్ హెడ్హెచ్ఆర్ రంగకుమార్, సిఎస్ఆర్ హెడ్ అడ్మిన్ అంజన్ ప్రకాష్...సప్తగిరి క్యాంపర్ లిమిటెడ్ మేనేజర్ హనీఫ్ సైబర్ సెల్ సి.ఐ షేక్ జాకీర్ పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులకు,కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం

**- నగర కమిషనర్ బాలస్వామి**





**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 3 మనం న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ నగర కమిషనర్ బాలస్వామి తమ చాంబర్లో ఇంజనీరింగ్ అధికారులకు మరియు కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ ,ఎస్ ఈ తో కలిసి నగరపాలక సంస్థ అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ విభాగం పనులకు సంబంధించి పలు అంశాలపై, కాంట్రాక్టర్లతో చర్చించడం జరిగినది. ముఖ్యంగా ఇప్పటివరకు లెటర్ అఫ్ యాక్సెప్టెన్సీ అగ్రిమెంట్ అయిన పనులన్నింటికీ వెంటనే పనులు మొదలు పెట్టాలని కాంట్రాక్టర్లతో కమిషనర్ చర్చించడం జరిగింది. ముఖ్యంగా రోడ్లు, కాలువలు మరియు కల్వర్టులు పనులకు సంబంధించి నాణ్యతగా పనులు చేయాలని కమిషనర్ కాంట్రాక్టర్లతో మాట్లాడడం జరిగింది. నగరంలో చాలా చోట్ల ప్యాచ్ వర్క్లు కల్వర్టులపై స్లాబ్స్, పార్కులో చిన్న చిన్న, మరమ్మత్తులు పైప్ లైన్ లీకేజీ పనులకు అలాంటి వాటికి అంచనాలు తయారుచేసి తమ దృష్టికి తీసుకువచ్చి వెంటనే మరమ్మతులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా కాంట్రాక్టర్లకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి కాని, ఎస్ ఈ దృష్టికి తీసుకురావాలని చెప్పడం జరిగింది. అంతే కాకుండా కాంట్రాక్టర్ల బిల్లుల పెండింగ్ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లు, కమిషనర్కి తెలియజేశారు. ముఖ్యంగా పూర్తి చేసిన పనులకు కూడా వెంటనే సంబంధిత ఇంజనీర్లు కొలతలు తీసి, ఎం బుక్ రికార్డింగ్ చేసి, ఎప్పుడు బిల్లులు అప్పుడే పంపాలని ఇంజనీరింగ్ అధికారులకు, కమిషనర్ సూచించారు. ఈ సమావేశానికి సూపరిండెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ , డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, మరియు కాంట్రాక్టర్లు తదితరులు హాజరు కావడం జరిగింది.

# దొంగలతో పోలిస్ దోస్తీ..

**దొంగతనాలపై ఫిర్యాదు చేసిన చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న ఎస్ఐ - గ్రామాల్లో కర్ణాటకమద్యం ఏరులై పారుతున్న పట్టించుకోని వైనం**

**శెట్టూరు ఏప్రిల్ 03 మనంన్యూస్ :** మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్న పట్టించుకోని పోలిసులు... "దొంగలతో దోస్తీ కట్టిన పోలిసులు" అనే దోరణిలో పోలిసుల ప్రవర్తన గత మూడు నెలలుగా నిత్యం ఏదో ఒక గ్రామంలో దొంగతనాలు వ్యవసాయ పోలాల్లో కరెంటు మోటార్లు, పనిముట్లు, డ్రిప్ పైప్ల,స్పింక్లర్లు ఎత్తుకెల్తున్న దొంగలు. ఇలాంటి దొంగతనాలపై స్టేషనులో పిర్యాదు చేస్తే కనీసం పిర్యాదు దారుడితో కనీస గౌరవం లేకుండా మాట్లాడటం వారి నైజం దొంగలపై కనీసం కేసు నమోదు చేయకుండా పిర్యాదు దారులతో ఎటకారంగా మాట్లాడుతూ పైశాచిక ఆనందంలో ఆ పోలీసు అధికారి వారి పై అధికారి తెలిపిన చర్యలు తీసుకో కపోవడంతో నిత్యం ఆ మండలంలో దొంగతనాలు జరుగు




తున్నాయి..ఇటీవల కాలంలో అధికార పార్టీకి ఓ సర్పంచ్ గ్రామంలో జరిగిన దొంగతనం పై పిర్యాదుచేసిన పట్టించుకోలేదని చర్చ మండలంలో ఎవరిని అడిగినా చెప్తారు..నేడు అదే మండలంలోని ఓ గ్రామంలో దొంగతనం జరిగినా సరైన పద్ధతిలో విచారణ చేయడంలో ఆ స్టేషను ఎస్ఐ విఫలం ఈరోజు జరిగిన ఆ గ్రామంలో దొంగతనం అక్కడ రెగ్యులర్గా జరుగుతున్న స్టేషనులో ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలిసులు ...పోలిస్ అధికారే దొంగతో దోస్తీ కట్టి ఇలా చేయిస్తున్నాడేమో అని అనుమానం.. ఎది ఎమైనా ఆ మండల ఎస్ఐ మాత్రం ఎవ్వరి మాట వినని సీతయ్య అంట అందుకే ఉన్నతాధికారుల మాటకు కూడా కేసులు నమోదు చేయ్యకుండా దొంగలను వెనకేసుకొస్తున్నాడని..సమాచారం.. ఇది వాస్తవ పరిస్థితిగత రాత్రి (బుధవారం)మండల పరిధిలో లక్ష్మంపల్లి గ్రామంలో జరిగిన దొంగతనం గూర్చిన పూర్తి సమాచారంస్థానిక పోలీస్ అధికారులు తెలుపక పోగా చేసేదేమిలేక సమాచారం మేరకు మాత్రమే వార్తలు రాయాల్సిన దుస్థితి మండల విలేకరులకు పట్టిందనిఆయా గ్రామాలప్రజలు చర్చించు కొంటున్నారు మీడియాకు ఉన్న శ్రద్ధ పోలీసులకు లేకపోవటంలో ఆంతర్యం ఏమిటని ఆయాగ్రామలప్రజలుఅనుమానంవ్యక్తం చేస్తున్నారు

## వైయస్సార్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులుగా నవీన్ కుమార్ ఎన్నిక..



**గుంతకల్లు ఏప్రిల్ 3 మనం న్యూస్ :** వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ,గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ ఆదేశాల మేరకు గురువారం వైయస్సార్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులుగా నవీన్ కుమార్ ని ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారం దరినీ గుర్తించిపదవులు కట్టబెట్టడం హర్షిని ఏమన్నారు వైయస్సార్ పార్టీ బలోపేతానికి తన వంతుకృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ మృతదేహానికి అంతిమ సంస్కారం..



**గుంతకల్లు ఏప్రిల్ 3 మనం న్యూస్ :** పట్టణంలోని పాత బస్టాండ్ చింతమాను దగ్గర 50 సంవత్సరాల గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు 2 టౌన్ పోలీసులు ఆనలుగురుసేవాసమితి సభ్యులకు సమాచారాన్ని ఇవ్వడంతో ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ ఆదేశాల మేరకు ఆ నలుగురు సేవా సమితి సభ్యులు అనాధ మృతదేహానికి అంతిమ సంస్కారములు నిర్వహించినారు.ఈ కార్యక్ర మంలో సమితి ఉపాధ్యక్షుడు రవీంద్ర, టూ టౌన్ వీరాంజనేయులు, ఓబులేష్, సభ్యులు, లింగేశ్వర్, రత్నమ్మ,ఈరమ్మ, అంజి బాబుపాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం వలన వృధాగా సిమెంటు బస్తాలు



**నంబులపూలకుంట ఏప్రిల్ 3 మనంన్యూస్ :** ధనియాని చెరువు పంచాయతీ సోమరాజు కుంట ప్రాథమిక పాఠశాల నాడు నేడు కేటాయించిన పాఠశాల మరమ్మతుల పనుల కోసం సిమెంటు బస్తాలని ప్రభుత్వం వారు పంపిణీ చేయడం జరిగింది. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వలన పంపిణీ చేసిన సిమెంట్ బస్తాలు లో దాదాపు 50 బస్తాలు సిమెంటు గడ్డ కట్టడం జరిగిందిఇలా గడ్డ కట్టిన సిమెంట్ ఇలాంటి ఉపయోగం లేకుండా పోయింది. నాడు నేడు పనులకు సంబంధించిన అధికారులు తనిఖీ నిర్లక్ష్యం వలన ఇలా వృధాగా అయినా సిమెంట్ బస్తాలు బాధితులు ఎవరు ఇంకనైనా సంబంధితఅధికారులుస్పందించివిచారించి చర్యలుతీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మడకశిర ఆర్టీసి డిపోలో రెండవ రోజు కొనసాగిన నిరసన



**మడకశిర, ఏప్రిల్ 03,మనంన్యూస్:** ఆర్టీసీ ఉద్యోగులపై జరుగుతున్న అక్రమ సస్పెన్షలను వెంటనే నిలిపివేయాలన్న డిమాండ్‌తో ఆర్టీసీ ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జిలతో చేపట్టిన నిరసన రెండవ రోజైన గురువారం కూడా కొనసాగించారు.ఈ సందర్భంగా ఎన్ఎంయుఏ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులపై జరుగుతున్న అక్రమ సస్పెన్షన్లు, తొలగింపులు నిలిపివేయాలని, 1/2019 సర్క్యులర్ ను వెంటనే అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నైట్ అవుట్ అలవెన్సు రాత్రివేళల గంటలను బట్టి పెంచాలని వారు డిమాండ్ చేసారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ ఉద్యోగులందరూ ఎర్రబ్యాడ్జిలతో డ్యూటీకి హాజరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయుఏ యూనియన్ నాయకులు పురుషోత్తం, జయసింహా, ముద్దన్న, తదితరులు, ఉద్యోగస్తులు సుబ్బారాయుడు,రామకృష్ణ,ఫక్రొద్దీన్, బాషా, తదితరులు పాల్గొన్నారు.

# 75 లక్షలతో నీటి పైప్లైన్ ప్రారంభం..

– ప్రజలకు నీటి సమస్యను తీర్చడమే మా ధ్యేయం – ముఖ్య అతిథులు గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు ఏప్రిల్ 3 మనంన్యూస్ :** గతంలో నిలిచిపోయిన అమృత్ పథకం పైప్లైన్ గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవతో మళ్లీ 70 లక్షల రూపాయలతో పైప్లైన్ ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సమస్య తీర్చడమే ధ్యేయమని గుంతకల్లు ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు గురువారం పట్టణంలోని మున్సిపాలిటీ కమిషనర్ నయీమ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పైప్లైన్ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి మున్సిపల్ చైర్ పర్సన్ భవాని వార్డు కౌన్సిలర్ కృపాకర్ పాల్గొన్నారు. అనంతరం గుమ్మనూరు నారాయణస్వామి గడ్డపారతో తవ్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ గుంతకల్లులో ఎన్నో సంవత్స రాలుగా ఉన్నటు వంటి సమస్యను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చెరువుతో నీటి పైప్ లైన్ ద్వారా సమస్య పరిష్కారం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు 70 లక్షల రూపాయలతో మంచినీటి పైప్లైన్ ఏర్పాటు చేయడానికి ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా ధర్మవరం గేట్ ప్రధానమైన సమస్యగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తీసుకొని సెంట్రల్ రైల్వే ద్వారా ఒక కోటి 70 లక్షల రూపాయలు అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు కేటాయించారు రాష్ట్ర ప్రభుత్వం మిగతా రెండున్నర కోటి నిధులు ఇవ్వనుందని అది కూడా త్వరలో అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ పూర్తి చేసి ప్రధానమైన సమస్యను తీరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి ,టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, మున్సిపల్ కౌన్సిలర్లు ఉడదాల ప్రభాకర్, ఆలర్వి వీరేష్,చిప్పగిరి ప్రతాప్ ,నందీశ్వర్,కేదార్నాథ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొలిమి రామాంజనేయులు, పామిడి మస్తాన్ ,పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే , స్నాతకోత్సవ వేడుకలు..

**గుంతకల్లు ఏప్రిల్ 3 మనంన్యూస్ :** పట్టణంలోని పిఎన్టి కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాల గుంతకల్లు-2 నందు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ప్రీ ప్రైమరీ నుండి ఒకటవ తరగతికి 5వ తరగతి నుండి 6వ తరగతికి వెళ్లబోయే విద్యార్థులకు అర్హత పత్రాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ రావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ..పిల్లలలో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని అవి పై తరగతులకు తోడ్పడతాయన్నారు. యూనివర్సిటీ స్థాయిలలో జరిగే స్నాతకోత్సవాన్ని ప్రాథమిక స్థాయిలో జరిపించడం బాగుందన్నారు. విద్యార్థుల అభివృద్ధికి కారకులైన, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమానికి జోనల్ ఇంచార్జ్ సబితా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పిల్లలలో ఊహ శక్తి, సృజనాత్మకతను వెలికి తీసి స్వీయ క్రమశిక్షణ పాటించేటట్టు చూడాలన్నారు. విద్యార్థులకు శు



భాకాంక్షలు తెలియజేశారు. ఇంకా విద్యార్థుల యొక్క వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ నాగభూషణం, పాఠశాల ప్రిన్సిపాల్ పురుషోత్తం, సి ఇంచార్జ్ ఖాదర్, ప్రైమరీ ఇంచార్జ్ హేమావతి, సౌందర్య, ప్రీ ప్రైమరీ అంజుమ్ మరియు ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూమానందశ్రమంలో అన్నదానంకు అనూహ్య స్పందన

– ఉచిత వాస్తు సలహాలు కోసం వివిధ ప్రాంతాలనుంచి పాల్గొన్న ప్రజలు





**మడకశిర, ఏప్రిల్ 03,మనంన్యూస్:**మడకశిర పట్టణం సమీపంలోని పెనుకొండ రోడ్డులోగల భూమానందశ్రమంలో గురువారం అన్నదానంనకు అనూహ్య స్పందన లభించిందని ఆశ్రమం వ్యవస్థాపకులు, ప్రముఖ వాస్తు పండితులు చందకచర్ల ధనుంజయ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ప్రతినెల 3వ తేదీన ఆశ్రమంలో నిర్వహిస్తున్న ఉచిత వాస్తు సలహాలు, సూచనలో భాగంగా గురువారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వివిధ ప్రాంతాల నుంచి వందలాది సంఖ్యలో ప్రజలు రావడం జరిగిందన్నారు. పలువురు తమ కొత్త ఇల్లు, షెడ్డులు, షాపింగ్ కంప్లెక్స్ లుతదితర నిర్మాణంనకు సంబంధించి మా స్వగ్రామాలకు వచ్చి వాస్తు ఆధారంగా పునాదులు వేయాలని, మరికొందరు, తమ నివాసలలో వాస్తు దోషాలతో కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాటి నివారణకు వాస్తు సలహాలు ఇవ్వాలని అభ్యర్థించడం జరిగిందన్నారు.వారి అభ్యర్థనలు మేరకు కొందరికి మీ సొంత ప్రాంతాలకు వచ్చి స్వయానా వాస్తు ఆధారంగా పునాదులు వేయిస్తామని, మరికొందరికి స్కెచ్ లు ఇస్తూ వాస్తు సలహాలు, సూచనలు వివరించడం జరిగిందన్నారు. సదూర ప్రాంతాలనుండి వచ్చిన వారికి భోజన వసతులు కల్పించినట్లు స్వామీజీ తెలిపారు.

# సజావుగా గుడిబండ వారపు పశువుల సంత బహిరంగ వేలంపాట

– రూ 33-3లక్షలకు దక్కించుకున్న టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్

**గుడిబండ, ఏప్రిల్ 03,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండ మేజర్ గ్రామపంచాయతీ వారపు పశువుల సంత బహిరంగ వేలం పాట కార్యక్రమం సజావుగా ముగిసింది. స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో గురువారం ఉదయం స్థానిక సర్పంచ్ జిబి కరుణాకర్ గౌడ అధ్యక్షతన, ఎంపీడీఓ గంగాధర్, ఇఓఆర్డి నాగరాజు నాయక్, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ డిప్యూటీ తహసీల్దార్, గుడిబండ, అమరాపురం, అగళి ఎస్ఐలు రాజ్ కుళ్లాయప్ప, ఇషాక్ బాషా, వీరేష్, తదితరుల సమక్షంలో వారపు పశువుల సంత బహిరంగ వేలం పాటను ప్రారంభించగా గుడిబండ మండలం, సీసీ గిరి గ్రామానికి చెందిన టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ రూ 33-3లక్షలకు దక్కించుకున్నట్లు ఇఓఆర్డి నాగరాజ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్‌లు తెలిపారు.కార్యక్రమంలోటిడిపి మండల కన్వీనర్ మద్దన్న కుంటప్ప,



జమ్మలబండమాజీ సర్పంచ్ శ్రీనాథ్, నాయకులు బూధిపల్లి జయరాం, దుర్గేష్, శశిధర్, లక్ష్మినరసప్ప, బాలేపల్లి రాజు, తదితరులు, గుడిబండ, అమరాపురం, అగళిఏఎస్ఐలురామాంజినేయులు,వెంకట రమణ, బషీర్, హెడ్ కానిస్టేబుళ్ళ, పోలీసు కానిస్టేబుళ్ళు, హోం గార్డులు, తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# లక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం



### ఆలయ కమిటీ అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్

**ధర్మవరం ఏప్రిల్ 03 మనంన్యూస్** : శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు మే నెలలో ప్రారంభం కాగలవని, వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ తెలిపారు. గురువారం సాయంత్రం ఆలయంలో ఉభయ దాతలు, సేవాకర్తలు, తదితర ప్రముఖులతో సమావేశాన్ని నిర్వహించారు. జరుగబోవు శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు చేపట్టాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించారు.ముఖ్యంగా మే 10న జరిగే రథోత్సవ వేడుకలు ఎంతో జాగ్రత్తగా, వైభవంగా నిర్వహించాల్సి ఉంటుందని ఇందుకోసం ప్రముఖుల సలహాలు సూచనలు స్వీకరించారు. బ్రహ్మోత్సవ వేడుకల్లో ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా వైభవంగా నిర్వహించేందుకు అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.బ్రహ్మోత్సవాల వేడుకలకు తగిన ఏర్పాట్లు, పాటించాల్సిన విధి విధానాలు, ఆనవాయితీగా వస్తున్న ఆగమ శాస్త్ర ప్రకారంపూజాకార్యక్రమాలుతదితర వాటి గురించి సమావేశంలో చర్చించారు. బ్రహ్మోత్సవ వేడుకలకు దాతల సహాయ సహకారాలు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారి వెంకటేశులు, పట్టణ ప్రముఖులు డి.వి.శ్యామరావు, కొత్తపాలెం హరి ప్రసాద్, జింక రామాంజనేయులు, తలారి వరప్రసాద్, శ్యామ్ కుమార్, పొరాళ్ల పుల్లయ్య, బండ్లపల్లి రంగనాథ్, తేరు కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు, తేరు సేవాకర్తలు, గజనాణ్యం, పట్టుసాలే సంఘం, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న కుటుంబ సభ్యులను పరామర్శ



### - కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి

**మడకశిర, ఏప్రిల్ 03,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని గాంధీబజార్ లో నివాసం ఉంటున్న కంసల కృష్ణాచారి కుటుంబం ఇటీవలే ఆత్మహత్యచేసుకున్న విషయం తెల్సిందే. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డితో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు కలసి గురువారం మృతుల నివాసం వెళ్లి కృష్ణాచారి, భార్య ఇద్దరు కుమారుల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి ప్రసాదించాలని దేవుడిని ప్రార్థించారు.కృష్ణాచారి తల్లి,తండ్రులను, సోదరులను పరామర్శించి ఓదార్చారు. తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఆత్మహత్యకు గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.తల్లి, తండ్రి, ఇద్దరు కుమారులు మొత్తం నలుగురు ఆత్మహత్య చేసుకోవడం ఎంతో బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర మండల కన్వీనర్ టీవీఎస్ మంజునాథ్, నాయకులు డాక్టర్ రవిశంకర్, రవీంద్రప్ప, సురంగాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పండ్ల తోటల రైతులకు ఆధిక సబ్సీడీలిచ్చి ఆదుకోండి..

### ఈ నెల 8న జరిగే రాష్ట్రస్థాయి ఉద్యాన రైతుల సదస్సును జయప్రదం చేయండి..జిల్లా రైతు సంఘము అద్యక్షులు చిన్నప్ప యాదవ్



**అనంతపురం ఏప్రిల్ 03**
**మనం న్యూస్ ప్రతినిధి:**
పండ్ల తోటల రైతులకు అధిక సబ్సిడీలిచ్చి ఆదుకోవాలనిఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ కోరారు. గురువారం జిల్లాలోని నార్పల మండలం బండ్లపల్లి, పప్పూరు, బొందలవాడ గ్రామాలలో ఆయన ఉద్యాన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉద్యాన పంటలకు అనువైన భూములు ఉన్నాయి కానీ సాగునీటి ప్రాజెక్టుల నిర్వీర్యంతో చివరి అయుకట్టు వరకూ సాగునీరు అందడం లేదన్నారు. బోరుబావులకు ఊట జలాలు అందక పోవడంతో బావులు, బోరుబావులు ఎండిపోయి అనేక ప్రాంతాలలో పండ్ల తోటలు ఎండి పోతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పండ్ల తోటల పెంపకాలకు సరిగా సబ్సీడీలు అందించడం లేదన్నారు. దీనితో ఉద్యాన రైతులు నష్టపోతున్నారన్నారు. రైతులు కష్టపడి పండ్లు కూరగాయలు పండిస్తే గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. నిల్వ ఉంచుకొని అమ్ముకోవడానికి కోల్డ్ స్టోరేజ్ లు లేక పంట నష్టమని తెలిసినా నష్టానికి అమ్ముకోవడం జరుగుతోందన్నారు. మరోపక్క దళారుల బెడద అధికంగా ఉందన్నారు. అందు కోసం పండ్లు, కాయగూరలు పండించే రైతుల సమస్యలపై డ్రై ల్యాండ్, హర్టికల్చరల్ సమస్యలపై సదస్సును ఈనెల 8న నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో రాష్ట్ర స్థాయి ఉద్యాన రైతుల సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా పండ్లతోటల రైతులు, కౌలు రైతులు పాల్గొనాలనికోరారు.జిల్లావ్యాప్తంగా ఉద్యాన రైతులు, కౌలు రైతులు హాజరై సలహాలు సూచనలు అందించి సధస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో నార్పల మండల రైతు సంఘం ప్రతి నిధులు లలితమ్మ, సంజీవ రాయుడు, ఈశ్వరయ్య, కుళ్ళాయప్ప, లక్ష్మీదేవి, రామాంజినమ్మ, బాగ్యమ్మ, నాగవేణి,రాజమ్మ, ఈశ్వరమ్మ,తదితరులు పాల్గొన్నారు.



# కురుగుంట పాఠశాలలో పోషణ్ అభియాన్..

### - ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులతో పర్యావరణానికి ముప్పు - ప్రజలకు తెలియజేస్తున్న ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు

**అనంతపురం ఏప్రిల్ 03 మనం న్యూస్ ప్రతినిధి** : ప్లాస్టిక్ కవర్లు, గ్లాసుల వాడకంతో పర్యావరణంకు ముప్పు వాటిల్లగలదని, అంతేకాక ఆరోగ్యానికి హానికరమని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు ప్రజలకు తెలియజేస్తున్నారు. అనంతపురం రూరల్ మండలం కురుగుంట ఎం పి. యు పాఠశాలలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, స్వయం ప్రతిపత్తి ఎన్. ఎస్.ఎస్ ఆధ్వర్యంలో రెండవ రోజైన గురువారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జువాలజీ అధ్యాపకులు జె.ఎల్. ఎన్.ప్రసాద్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా అనిమియా, పోషకాహార లోపం తలెత్తకుండా ఎటువంటి ఆహారం తీసుకోవాలన్నది తెలియజేసారు.సమతుల్య ఆహారాన్ని శరీరానికి అందించడం కోసం ప్రోటీన్లు, కార్బోహైడ్రెట్లు, కొవ్వు పదార్థలు, విటమిన్లు,మినరల్స్ వంటివి తీసుకోవాలన్నారు. రసాయనిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్. పి. రామకృష్ణ ప్లాస్టిక్ వాడకంతో కలిగే నష్టాలు, పర్యావరణంకు కలిగే ముప్పును తెలియజేసారు.ప్లాస్టిక్ వాడకంతో ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినగలవన్నారు. 120 మైక్రోన్ల ప్లాస్టిక్ కవర్లు వాడ




వచ్చున్నారు.ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయంగా కాటన్ బ్యాగులు, స్టీల్, గాజు గ్లాసులు వాడాలన్నారు. భోజనాలకు అరిటాకులు, విస్తరాకులు విని యోగించాలన్నారు. తదుపరి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కురుగుంట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికి హానికరమని ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణు ప్రియ వాలంటీర్లతో స్వర్ణంధ్ర, స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

# బిల్డింగ్ స్టోన్,క్వారీపై చర్యలు చేపట్టండి

### తహసీల్దార్, ఎస్సైకు వినతిపత్రం అందజేసిన ప్రజలు



**డి. హీరెహాల్ ఏప్రిల్ 3 మనంన్యూస్** : మండల పరిధిలోని మలపనగుడి గ్రామ సమీపాన గల బిల్డింగ్ స్టోన్ క్వారీ పై వెంటనే చర్యలు చేపట్టాలని శుక్రవారం స్థానిక ఎస్సై,తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ బిల్డింగ్ స్టోన్ క్వారీ నుండి విపరీతంగా దుమ్ము ధూళి భారీగ వెలువడుతున్న నేపథ్యంలో చుట్టు ప్రక్కల రైతుల పొలంలోకి చేరి ఆ దుమ్ము పంటపై చేరుకోవడంతో పంటలు పండక పెట్టిన పెట్టుబడులు రాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నామని, ఇప్పటికే తీవ్ర నష్టం లో ఉన్నామని అన్నారు. క్వారీలో బ్లాస్టింగ్ చేయడం తో చుట్టు ప్రక్కల రైతుల పొలాల్లో బోర్లు ఇంకిపోవడం తో పంటలు సక్రమంగా పండడం లేదని మండిపడ్డారు.గత 6 సంవత్సరాలనుండి రైతులు క్వారీ పై చర్యలు చేపట్టాలని గతం లో పిర్యాదు చేసిన అధికారుల నుండి చలనం లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. నేడు అనగా శుక్రవారం మలపనగుడి రైతులు క్రషర్ దగ్గరకు వెళ్లి అపాలని కోరగా అక్కడి వ్యక్తులు రైతులపై దౌర్జన్యానికి పాల్పడ్డారని తెలిపారు. కావున వెంటనే చర్యలు చేపట్టాలని స్థానిక తహసీల్దార్, ఎస్సై కు విన్నవించుకున్నట్టు వారు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.



# చినుకు పడితే చాలు కరెంట్ కట్

### అంధకారంలో గ్రామాలు -పట్టించుకోని విద్యుత్ అధికారులు

**అమడగూరు ఏప్రిల్ 3 మనంన్యూస్** : చినుకు పడితే చాలు కరెంట్ కట్ అవు తుంది. దీంతో గ్రామాలు అంధకారం లోనే మగ్గుతున్నాయి. విద్యుత్ అధికా రులు నిర్లక్ష్యంతో మండలంలోని చినగానిపల్లి పీడర్ కు సంబందించిన గ్రామాలు నిత్యం చీకట్లో నే మగ్గుతున్నాయి.బుధవారం సాయంత్రం నుండి విద్యుత్ లేకపోవడంతో రాత్రిలో కూడా 20 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. చినగానిపల్లి పీడర్ లోడ్ ఎక్కువ ఉండటంతో పాటులైన్మెన్లు,విద్యుత్అధికారులుస్థానికంగాఅందుబాటులో లేకపోవడంతో విద్యుత్అంతరాయంనిరంతరంకలుగుతోందని ప్రజలు అంటున్నారు.వర్షా కాలం వచ్చిందంటే ప్రజలు చీకటిలోనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమాంటూ గడపల్సిన పరిస్థితి నెలకొంది.పవర్ స్టేషన్కి ఫోన్ చేస్తే ట్రిప్ అవుతోందని చెబుతారు తప్ప పరిస్కారం కాదని వాపోతున్నారు.లైన్ మెన్ లు స్పందించలేదని ప్రజలు వాపోతున్నారు.అంతేకాక విద్యుత్ వైర్లు కింద ముళ్లపొదలు ఎపుగా పెరగడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని ప్రజలు చెబుతున్నారు.విద్యుత్ అధికారులు వెంటనే స్పందించివిద్యుత్సరఫరా చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఆధునికరణ పనులకు సహకరించిన వారికి అభినందనలు

**బొమ్మనహాల్ ఏప్రిల్ 3 మనంన్యూస్** : స్టానిక మండల విద్యా అధికారి కార్యాలయం ఆధునికరణ పనులకు సంహరించిన వారికి స్థానిక మండల విద్యా కార్యాలయంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్య అధికారి వీరన్న, మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగింది. గ్రానైట్ దాతలుగా రంజిత్ పోమార్, రిటైర్డ్ ఎంఈఓ లు నారాయణరెడ్డి, తిప్పే స్వామి, ఎర్రే గౌడ్, ఈశ్వర్ గౌడ్, ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ గుత్తి డివిజన్ అధ్యక్షులు ఎమ్. నారాయణరెడ్డి, యుటిఎఫ్, ఏ పిటిఎఫ్ నాయకులు, మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు,ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో అభినందన కార్యక్రమాన్ని పురస్కరించుకుని గణేష్,లక్ష్మి, సరస్వతి చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.

